

క్రైస్తవ మాసపత్రిక
క్రై పా వా క్యము
www.preachers
మార్చి
2026

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .


1. క్రీస్తుయొక్క ఆధిక్యత - కె.జి. కుమార్

2. సాధుత్వము (Gentleness) - పి. చంద్రశేఖర్

3. క్రొత్త ఆకాశము-క్రొత్త భూమి - డి. శ్రీధరరావు

4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 149 - కె. సంధ్యారాణి


## OWNERSHIP INFORMATION:


| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication<br>& Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 **,** అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711



కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.in

# క్రైస్తవార్త్రేమ

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 29 | మార్చి 2026 | సంచిక 3


## క్రీస్తుయొక్క ఆధిక్యత (కొలొస్సయులు 1:15-20)

- డా॥ కె.జి.కుమార్

కొలొస్సయులకు 1:15-20 యేసు క్రీస్తును సృష్టి మరియు విమోచనపై సర్వోన్నతుడిగా, అదృశ్యుడైన దేవుని స్వరూపంగా, సమస్త సృష్టికి సృష్టికర్త/పోషకుడిగా మరియు సంఘానికి శిరస్సుగా చూపిస్తుంది. ఆయన తన రక్తము ద్వారా సమస్త అధికారములను జయించి, సమాధానపరచుటకు ఆయనకున్న సర్వోన్నతత్వము ఆయనకు సంపూర్ణతను కల్పిస్తుంది, తద్వారా ఆయన సర్వాధికారమునకును ఆరాధనకును యోగ్యుడయ్యాడు.

**ప్రసంగం:** క్రీస్తు యొక్క ఆధిక్యత (కొలొస్సయులు 1:15-20)

పరిచయం:

అనేక స్వరాలు, పోటీపడే అధికారాలతో నిండిన ఈ లోకంలో, పౌలు కొలొస్సీయులకు వ్రాస్తూ ఒక ప్రాథమిక సత్యాన్ని ప్రకటించాడు: యేసుక్రీస్తు అందరికంటే శ్రేష్ఠుడు. ఆయన కేవలం ఒక మంచి బోధకుడు లేదా ఒక అల్ప దైవం కాదు; ఆయన సకల సృష్టి మీద మరియు నూతన సృష్టి (సంఘం) మీద సర్వోన్నతుడు.

సృష్టిలో శ్రేష్ఠత (కొలొస్సయులు 1:15--17)

**"అదృశ్యుడైన దేవుని స్వరూపం"** (వ. 15): యేసు కేవలం ఒక ప్రతిబింబం కాదు; ఆయన దేవుని స్వభావానికి ఖచ్చితమైన ప్రతిరూపం (హెబ్రీయులు 1:3). యేసును తెలుసుకోవడమంటే తండ్రిని తెలుసుకోవడమే.

**"సమస్త సృష్టికి ఆదిసంభూతుడు"** (వ. 15): ఈ బిరుదు స్థానాన్ని సూచిస్తుంది, పుట్టుక క్రమాన్ని కాదు. ఇది ప్రతిదానిపై ఆయనకున్న సర్వోన్నత అధికారాన్ని మరియు వారసత్వాన్ని సూచిస్తుంది.

సృష్టికి కారకుడు మరియు లక్ష్యం (వ. 16): దృశ్యమైనవి, అదృశ్యమైనవి, సింహాసనములు మరియు రాజ్యములు -అన్నీ ఆయన చేత మరియు ఆయన కొరకే సృష్టించబడ్డాయి.

**సమస్తమును నిలబెట్టువాడు** (వ. 17): ఆయన సమస్తమునకు ముందున్నవాడు, మరియు ఆయనయందే సమస్తము నిలిచియున్నది. ఆయనే విశ్వానికి ఆక్సిజన్ వంటివాడు.

విమోచనలో శ్రేష్ఠత (కొలొస్సయులు 1:18--20)

**సంఘమునకు శిరస్సు** (వ. 18): ఆయన భౌతిక సృష్టిని ఎలాగైతే ప్రారంభించాడో, అలాగే నూతన సృష్టిని (సంఘమును) కూడా ప్రారంభించాడు. ఆయనే సర్వోన్నత అధికారి.

**దేవుని పరిపూర్ణత** (వ. 19): దేవుని పరిపూర్ణత అంతా ఆయనలో నివసిస్తుంది. బైబిలుకు వెలుపలి ఆత్మీయ శక్తులు లేదా రహస్య జ్ఞానం అవసరం లేదు.

**సిలువ ద్వారా సమాధానపరచువాడు** (వ. 20): క్రీస్తు శ్రేష్ఠుడు, ఎందుకంటే పాపంవలన ఏర్పడిన అంతరాన్ని ఆయన ఒక్కరే పూడ్చగలరు. ఆయన మానవ ప్రయత్నం ద్వారా కాదు, తన సిలువ రక్తము ద్వారా సమాధానమును సాధించిపెట్టారు.

**ముగింపు:** సర్వస్వం ఆయనే.

సృష్టిలో మరియు విమోచనలో ఆయనకున్న సర్వోన్నత స్థానం కారణంగా, క్రీస్తు మన జీవితాలలో అగ్రస్థానానికి అర్హుడు. ఆయనే ఈ విశ్వాన్ని కలిపి ఉంచగలిగితే, ఆయన మీ జీవితాన్ని కూడా కలిపి ఉంచగలడు. మనం నిరర్థకమైన తత్వశాస్త్రాల నుండి వైదొలిగి, యేసు యొక్క సంపూర్ణతపై దృష్టి పెడదాం.

కొలొస్సయులకు 1:15-20: ప్రధాన వచనం.

హెబ్రీయులు 1:2-3: క్రీస్తు దేవుని మహిమను ప్రసరింపజేసేవాడు మరియు దానిని నిలబెట్టేవాడు.

యోహాను 1:1-3: సమస్తమును సృష్టించిన వాక్యముగా క్రీస్తు.

కొలొస్సయులు 2:9-10: దైవత్వము యొక్క సంపూర్ణత అంతయు శరీరరూపముగా క్రీస్తునందు నివసించుచున్నది.

అంశాలు

**ఆధిక్యత:** యేసు అన్ని అధికారాల కంటే శ్రేష్ఠుడు.

సృష్టికర్త/పోషకుడు: యేసు సమస్తమును ఏకముగా పట్టి ఉంచుచున్నాడు.

**సయోధ్య:** దేవునితో సమాధానం యేసు ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.

## సాధుత్వము (Gentleness)

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

ప్రియమైన కృపావాక్యము పాఠకులందరికి నా వందనములు. గడిచిన వేసవి కాలమంతయు మిమ్మును, మమ్మును కాచిన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.

"అయితే ఆత్మఫలమేమనగా-ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము (సాధుత్వము) ఆశానిగ్రహము" (గల. 5:22-23).

I. **సాధుత్వము అంటే ఏమిటి?:-** గలతీ 5:23 వచనములో సాత్వికము లేక సాధుత్వము అను పదమును గ్రీకు భాషలో Prautes (ప్రౌటేస్) అని అందురు. దీని అర్థమేమనగా సాధుత్వము లేక సాత్వికము (Meekness)

అని కూడ పిలుస్తారు. ఒక వ్యక్తి గొప్ప శక్తి అధికారము కలిగియుండి కూడ ఇతరులపట్ల వినయము, మరియు జాగ్రత్తతో తన శక్తిని అదుపులో ఉంచుకోవడం. సాధుత్వము కలిగియుండుట బలహీనత కాదు (Gentleness is not Weakness) అది గొప్ప బలము (2) అధికారమును బలమును సరియైన పద్ధతిలో ఉపయోగించుటను సాధుత్వమందురు (Power Under Controle).

## II. బైబిల్‌నందుగల ఉదాహరణలు:-

1. **మోషే:-** యెహోవా "మోషే భూమిమీదనున్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు" అని మోషేను ప్రశంసించెను (సంఖ్యా. 12:3).

2. **యేసుక్రీస్తు:-** "నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నాకాడి ఎత్తికొని నాయొద్ద నేర్చుకొనుడి. అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును" (మత్త. 11:29). "ఇదిగో నీ రాజు సాత్వికుడై గాడిదను భారవాహక పశువుపిల్లయైన చిన్న గాడిదను ఎక్కి నీ యొద్దకు వచ్చుచున్నాడు (మత్త. 21:5, జెక. 9:9, యెష. 42:3).

వ్యభిచారంలో పట్టుబడిన స్త్రీపట్ల యేసు చూపిన కనికరము అదే గొప్ప సాధుత్వం. ఆమెచుట్టూ ఉన్న గుంపు రాళ్ళతో కొట్టాలని చూసినప్పుడు, "యేసు మీలో పాపము లేనివాడు మొట్టమొదట ఆమెమీద రాయి వేయవచ్చునని వారితో చెప్పెను. వారు మనస్సాక్షిచేత గద్దింపబడినవారై పెద్దవారు మొదలుకొని చిన్నవారివరకు ఒకనివెంట ఒకడు బయటకు వెళ్లిరి" (యోహా. 8:5-11). యేసు ఆమెను చూచి "ఇకను పాపము చేయకు" అని సౌమ్యంగా సరిదిద్ది ఆమె పాపములను క్షమించెను.

3. **పౌలు:-** ఒకప్పుడు దూషకుడు హింసకుడైన పౌలు ఆ తర్వాత విశ్వాసులను ప్రేమించాడు (1 తిమో. 1:12-13). "అయితే స్తన్యమిచ్చు తల్లి తన సొంత బిడ్డలను గౌరవించునట్లుగా, మేము మీ మధ్యను సాధువులమై యుంటిని. మీరు మాకు బహుప్రియులై యుంటిరి గనుక మీయందు విశేషాపేక్ష గలవారమై దేవుని సువార్తను మాత్రముగాక మా ప్రాణములను కూడా

మీకిచ్చుటకు సిద్ధపడి యుంటిమి" (1 థెస్స. 2:7-8).

పౌలు ఖైదీగా యుండి తను ఎక్కువ కాలం బ్రతుకడని గ్రహించియుండెను. అప్పటికే కొందరు క్రైస్తవులు హతసాక్షులుగా చంపివేయబడిరి. ఒకప్పుడు క్రైస్తవులను హింసించువారిలో తాను కూడ ఉండెనను సంగతిని పౌలు యెరిగియుండెను. ఎన్ని కష్టములు ఎదురైనను క్రైస్తవులు సాధుత్వమును కలిగియుండుటలో నిలకడగా నిలిచియుండవలెనని పౌలు ప్రోత్సాహించుచున్నాడు.

## III. సాధుత్వం లేక సౌమ్యత ఎందుకు ప్రాముఖ్యం:-

1. దేవుని స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది - "నీ రక్షణ కేడెమును నీవు నాకందించుచున్నావు నీ కుడిచెయ్యి నన్ను ఆదుకొనెను నీ సాత్వికము నన్ను గొప్ప చేసెను (కీ. 18:35).

2. హృదయాలను తెరుస్తుంది - "మృదువైన మాట క్రోధమును చల్లార్చును నొప్పించు మాట కోపమును రేపును" (సామె. 15:1).

3. లోకానికి సాక్ష్యము - "మీ సహనమును (మృదుత్వము) సకల జనులను తెలియబడనియ్యుడి" (ఫిలి. 4:5)

## IV. క్రైస్తవులు సాధుత్వము (Gentleness) కలిగియుండవలెను:-

1. సాత్వికమును సంపాదించుకొనుము - "దైవజనుడా, నీవైతే వీటిని విసర్జించి నీతిని, భక్తిని, విశ్వాసమును, ప్రేమను, ఓర్పును, సాత్వికమును(సాధుత్వము) సంపాదించుకొనుటకు ప్రయాసపడుము" (1 తిమో. 6:11).

2. సాత్వికమును ధరించుకొనవలెను - "కాగా, దేవునిచేత ఏర్పరచబడిన వారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి" (కొల. 3:12).

3. మనుష్యులందరి యెడల సంపూర్ణమైన సాత్వికమును కనుపరచవలెను- ప్రతి సత్కార్యము చేయుటకు సిద్ధపడి యుండవలెననియు, మనుష్యులందరి యెడల సంపూర్ణమైన సాధుత్వము (సాత్వికము)ను

కనుపరచవలెను (తీతు 3:2).

4. సహోదరుడు తప్పు చేసిన యెడల అట్టివానిని సాత్వికమైన మనస్సుతో మంచి దారికి తీసుకు రావలెను (గల. 6:1). "సహోదరులారా, ఒకడు ఏ తప్పిదములోనైనను చిక్కుకొనిన యెడల ఆత్మసంబంధులైన మీలో ప్రతివాడు తానును శోధింపబడుదునేమో అని తన విషయమై చూచుకొనుచు, సాత్వికమైన మనస్సుతో అట్టివానిని మంచిదారికి తీసికొని రావలెను" (గల. 6:1).

5. వాక్యమును సాత్వికముతో అంగీకరించవలెను (యాకో. 1:21).

   "అందుచేత సమస్త కల్మషమును విర్రవీగుచున్న దుష్టత్వమును మాని, లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి" (యాకోబు 1:21).

6. మీలో జ్ఞాన వివేకములు గలవాడెవడు? వాడు జ్ఞానముతో కూడిన సాత్వికము గలవాడై తన యోగ్యప్రవర్తనవలన తన క్రియలను కనుపరచవలెను (యాకో. 3:13).

7. నిర్మలమైన మనస్సాక్షి కలిగినవారై, మీలో ఉన్న నిరీక్షణనుగూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండవలెను (1 పేతు. 3:15-16).

## V. <u>సాధుత్వం ఎలా పెంపొందించుకొవలెను:</u>-

1. క్రీస్తులో నిలిచిఉండి ఆత్మఫలము ఫలించాలి (గల. 5:22-23) అట్లు ఫలించుటవలన మనం సాధుగుణము పెంపొందించుకొనగలము.

2. ఇతరుల అపరాధములు క్షమించుట ద్వారా మనలో సాధుత్వమును పెంపొందించుకొనవలెను (మత్త. 6:14-15).

3. ఓర్పును పాటించుటవలన - "ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును" (ప్రసంగి 10:4).

4. యేసుతో సహవాసము చేయుట ద్వారా - "మన సహవాసమైతే తండ్రితో

కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను ఉన్నది" (1 యోహా. 1:3).

ప్రియమైన మిత్రులారా సాత్వికులు భూలోకమును స్వతంత్రించుకొందురని కొండమీద ప్రసంగమందు యేసు బోధించెను (మత్త. 5:5). ఇది అతికష్టమైన సుగుణము, సాత్వికము, వినయము, ఓర్పులను కలిగియుండుము. ఇది లోబడు గుణము కలిగినట్టిది. మన పాపముల కొరకు యేసు తనను తాను సాత్వికునిగా చేసికొనెను. ఆయన ఆకారమందు మనుష్యునిగా కనబడి మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను. యేసుప్రభువు చూపిన ఈ గొప్ప మాదిరిని మనము అనుసరించుట అవశ్యము (ఫిలి. 2:7-8). సాధుత్వము కలిగి దేవుని నామమునకు మహిమ కల్గించెదము. మహిమగల దేవుడు మన కొరకై ఏర్పాటుచేసిన పరలోకములో ప్రవేశించి నిత్యానందము మరియు నిత్యజీవము పొంది యుగయుగములు ఆయనతో జీవించుదుము గాక!

## క్రొత్త ఆకాశము-క్రొత్త భూమి

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవాక్యము:** ప్రక. 21:1-5

**పరిచయము:**

ప్రభువునందు ప్రియులైన "కృపావాక్యము" పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామములో అందరికి వందనములు. ఇక్కడ తెలియజేయబడిన మూలవాక్యభాగము ద్వారా ఈ అంశమును మనము వివరముగా పరిశీలింతుము.

ప్రకటన గ్రంథమునందు రెండు భాగములు కలవు. అందులో మొదటిది 1వ అధ్యాయము నుండి 20వ అధ్యాయమువరకు మొదటి భాగము దేవుని తీర్పు మరియు పోరాటము (తగాదాల) కాలమును సూచిస్తుంది. అయితే రెండవ భాగము 21వ అధ్యాయము నుండి 22 చివరి వరకు జరుగబోయే విషయములను

తెలియజేయుచున్నది మరియు 21వ అధ్యాయము బాహ్యావివరణనను చూచినప్పుడు 21:1-8 వచనము పునరుద్ధరణ గూర్చియు (జరుగబోయే)

21:9-27 నూతన యెరూషలేము అను పరలోక పట్టణమును గూర్చియు చెప్పుచున్నది. ఇది యోహాను చూసిన చివరి దర్శనం. తీర్పు జరిగిన తరువాత జరుగబోయే క్రొత్త సృష్టి గూర్చి చెప్పుచున్నాడు.

## I. అంత నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని అని యోహాను అపొస్తలుడు చెప్పుచున్నాడు

వీటి విషయములో దేవుడు పూర్వమందు ప్రవక్త అయిన యెషయా ద్వారా ప్రవచించినాడు. యెష. 65:17లో "ఇదిగో నేను క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని సృజించుచున్నాను". ముందుగా తన ప్రవక్త ద్వారా దేవుడు ప్రవచించినాడు. అవి ఎన్నటికి లయము కావు అని తెలియజేసాడు (యెష. 66:22). అంటే ఆదికాండము 1వ అధ్యాయములో కలుగజేసిన ఆకాశములు భూమియు పూర్తిగా తీసివేయబడును అని అర్థము అగుచున్నది.

అనాది కాలములో దేవుడు కలుగజేసిన దేవుడు కోరిన విధముగా లేకపోవుట పాపము, మరణము, సమస్త దుష్టక్రియలు, ఏలుట మనము చూడగలము. అందువలన దేవుడు వాటిని పూర్తిగా లయము చేసి, శాశ్వతముగా ఉండి, క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమి చేయనిశ్చయించుకొన్నాడు.

సముద్రమును ఇకను ఉండదు (2 పేతు. 3:10-13). గమనించినప్పుడు పంచభూతములు మిక్కుటమైన వేంద్రముతో లయమైపోవును. భూమియు, దానిమీద కృతములు కాలిపోవును అని చెప్పుచున్నాడు. ఆయన వాగ్దానమునుబట్టి క్రొత్త ఆకాశముల కొరకును, క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము. వాటియందు నీతి నివసించును. నీతి అనగా మన ప్రభువైన యేసుక్రీస్తు (1 కొరి. 10:31, మార్కు 13:31). మనము చూచినప్పుడు ఆకాశము భూమి గతించిన అనే మాట మన ప్రభువు వాడినట్లుగా మనము చూడగలము. కాబట్టి మొదటి ఆకాశము, భూమియు, సముద్రము తప్పకుండా గతించిపోవును.

క్రొత్త ఆకాశమునందు క్రొత్త భూమిలో ఎవరు నివాసముంటారు

1. క్రీస్తుయేసునందు బాప్తిస్మము పొందినవారు, క్రీస్తును ధరించుకొని ఆయన వాక్యప్రకారము జీవించినవారు (యోహాను 14:1,6).

క్రీస్తు సంఘమునందు ఉన్నవారు గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములు ఉదుకుకొనువారు ధన్యులు వారు మాత్రమే నివాసముందురు (ప్రక. 7:13,14).

2. పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధికులును వీరికి క్రొత్త ఆకాశమునందు, క్రొత్త భూమియందు ప్రవేశము లేదు (ప్రక. 21:8).

## II. నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్త కొరకు అలంకరింపబడినది. ప్రక. 21:2-4

నూతనమైన యెరూషలేము మరియు పరిశుద్ధ పట్టణము సంఘమును అనగా దేవుని ప్రజలను చూచిస్తుంది. పెండ్లి కుమారుడు అనగా ప్రభువైన యేసుక్రీస్తు పెండ్లి కుమార్తె అనగా సంఘమును సూచిస్తుంది (1 కొరి. 15:24). అటు తరువాత సమస్తమైన ఆధిపత్యమును, అధికారమును బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యమును అప్పగించును. రాజ్యమును అనగా సంఘమును అప్పగించును. అటు తరువాత అంతము వచ్చును. అప్పటి నుండి సంఘము అనగా దేవుని ప్రజలు నిరంతరము దేవునితో నివాసము చేతురు. గొఱ్ఱెపిల్ల పెండ్లి విందుకు పిలువబడినవారు ధన్యులు (ప్రక. 19:7-9). దేవుడు మూడు విధములుగా తన ప్రజలతో నివాసము చేయును.

1. పాతనిబంధన కాలంలో దేవుడు తన ప్రజల మధ్య నివాసము చేసాడు. లేవి. 26:11-12, యెహె. 37:27-28
2. క్రొత్త నిబంధన కాలంలో ప్రజల హృదయములో నివాసము చేస్తున్నాడు. హృదయము దేవుని ఆలయము. ప్రక. 3:20, 1 కొరి. 3:16, 16:19
3. ఇకమీదట దేవుని ప్రజలు నిరంతరము ఆయనతో జీవించుదురు. ప్రక. 21:3. గొఱ్ఱెపిల్ల వారికి కాపరి. ప్రక. 7:17, యెష. 25:8 మరణమును ఆయన మ్రింగివేయును.

ఎ) మరణము ఇక ఉండదు, కడపటి శత్రువు నశింపజేయును. 1 కొరి. 15:26

బి) దుఃఖము, ఏడ్పైనను, వేదనైనను ఇక ఉండదు.

సి) పాపమువలన వచ్చిన శాపము, దీనికి సంబంధించినవన్నియు తొలగిపోయెను, తీసివేయబడెను.

డి) మొదట లోకము గతించిపోయెను. ఈ లోకము అందులో ఉన్న సృష్టి సమస్త పాపము, మరణము గతించిపోయెను.

## III. సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నాను. 21:5వ

ఎ) నోవహు కాలములో మొదటి సృష్టి జలప్రళయము ద్వారా నశించిపోయెను. ఆది. 6-8

బి) అటు తరువాత నోవహును అతని కుటుంబము క్రొత్త సృష్టికి ప్రారంభమాయెను, కారణమాయెను. ఆది. 9-10 అధ్యా.

సి) అలాగే ఇప్పుడు యేసుక్రీస్తు ద్వారా దేవుడు సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నాడు. మొదటి సంగతులు గతించిపోయెను. ప్రక. 21:4

డి) ఈ మాటలు నమ్మకమును నిజమునై యున్నవి ఇందులో ఎంతమాత్రము అసత్యము లేదు ఎందుకనగా దేవుడే వాటిని తప్పకుండా నెరవేర్చును.

కావున ప్రభువునందు ప్రియ సహోదరులు, సహోదరీలు క్రొత్త ఆకాశములో క్రొత్త భూమిలో ఉండునట్లు ఎంతో పరిశుద్ధమైన ప్రవర్తన, భక్తితోను, ఎంతో జాగ్రత్త గలవారై యుండవలెను (2 పేతు. 3:12). పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడలేడు (హెబ్రీ 12:14). ఇంకా ఎవరైనను సువార్తకు లోబడకుండా ఉంటే వాక్యము విని విశ్వాసముంచి, మారుమనస్సు పొంది, యేసుక్రీస్తుని దేవుని కుమారుడని ఒప్పుకొని బాప్తిస్మము పొందితే అప్పుడు క్రొత్త ఆకాశమును,క్రొత్త భూమిని చూచుటకు అర్హత సంపాదించుకొందువు. అట్టి కృపాభాగ్యము దేవుడు దయచేయును గాక.

# ఓ జీవన నేస్తమా జాగ్రత్త!-147

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు.

నీతిగా జీవించుట అనేటువంటి అంశమును గూర్చి మనం నేర్చుకుందాము.

ఈ భూమిమీద అన్నిటికంటే కష్టమైనది ఏదైనా వున్నదా అంటే అది నీతిగా బ్రతుకుటయే. ఎందుకనగా ఈ లోకములో వున్నప్పుడు అవసరమునుబట్టి చాలామంది అబద్ధాలు ఆడతావుంటారు, ఇతరులను మోసం చేస్తూవుంటారు. వారికి నచ్చినదాని కొరకు కొన్నిసార్లు నీతిని తప్పుతూ వుంటారు.

నీతి కొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు: వారు తృప్తిపరచబడుదురు (మత్త. 5:6).

ఎవరైతే ఈ భూమిమీద నీతిని జరిగించుటకు ఇష్టపడుదురో అనగా నీతి కొరకు వారు తమ ఇష్టాలను చంపుకొని కొన్ని కష్టాలైనా భరిస్తూ నీతిని జరిగిస్తారో వారికి ఏ కొదువ లేకుండగా దేవుడు వారిని తృప్తిపరుస్తాడు.

ఇటువంటి విశ్వాసమును మనము కలిగియుండాలి. అంతేకానీ మోసాలుచేస్తూ, లంచాలు తీసుకొంటూ, అబద్దాలు ఆడుతూ ఇతరుల యెదుట మంచివారిగా నటిస్తూవుంటే అది ఎంతకాలమో సాగదు. దేవున్ని మనము మోసగించలేము.

ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొనువానిని ఆయన అంగీకరించును (అపొ.కా. 10:35).

ప్రియులారా దేవునికి భయపడి నీతిగా నడుకొనువానిని ఆయన ఎప్పటికి విడువడు అది మనందరికి తెలిసిన విషయమే. తండ్రియైన దేవుడు నోవహుతో అంటున్న మాటలను చూడుడి.

యెహోవా - ఈ తరమువారిలో నీవే నా యెదుట నీతిమంతుడవై యుండుట చూచితిని గనుక నీవును నీ యింటివారును ఓడలో ప్రవేశించుడి (ఆది. 7:1).

ఈ వాక్యభాగమును బట్టి మనం ఒక విషయమును నేర్చుకొనవచ్చు అదేమనగా మనం నీతిగా బ్రతికితే ఆయన మనలను బ్రతికిస్తాడు నోవహులాగా.

నోవహు తరములో ఆయన ఒక్కడే దేవునికి నీతిమంతుడుగా కనబడినట్లుగా మనం చూసాం. ఆయన నీతి ఆయనను మాత్రమే కాక తన కుటుంబమును కూడ బ్రతికించింది. అ.పొ.పౌలుగారు రోమీయులకు వ్రాస్తు అంటున్న మాటలను చూడుడి.

పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి; ఇందుకు దేవునికి స్తోత్రము (రోమా 6:18).

క్రైస్తవులమైన మనము క్రీస్తునందు ఎప్పుడైతే బాప్తిస్మము తీసుకొని నూతనంగా జన్మించామో ఇక పాపమనేది మన ఇంట్లోకాని, మన ఒంట్లోకాని, రాకూడదు. కారణం ఇప్పుడు మనం క్రీస్తుకు మరియు నీతికి దాసులము కాని పాపానికి కాదు.

అయితే ఈ దినములలో క్రైస్తవులమని చెప్పుకొనేవారంతా కూడా నీతిమాలిన పనులు చేస్తూ దేవునికి అవమానమును తెస్తున్నారు. నోవహువలే, లోతువలే వుండేవారు బహుకొద్దిమందే అని మనం చెప్పవచ్చును.

మనం బాప్తిస్మము తీసుకొన్న తరువాత మనలో ఏమైనా మార్పువచ్చిందా లేకపోతే మన పాత బ్రతుకునే బ్రతుకుచున్నామా అనేది మనల్ని మనమే పరిశీలించుకోవాలి.

నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది (మత్త. 5:10).

ప్రియసోదరీ ఇట్టి విశ్వాసము మనలో వున్నదా ఎవరైనా మనల్ని ఒక మాట అంటే మనం తట్టుకోలేము తిరిగి వారిని రెండు మాటలు అంటాం. అదేవిధముగా ఒక దెబ్బకొడితే తిరిగి వారిని రెండు దెబ్బలు వేస్తాము అది మనుష్యులుగా మన స్వభావము కానీ మనల్ని తిట్టిన వారిని తిరిగి తిట్టకుండగా, కొట్టిన వారిని తిరిగి కొట్టకుండగా ఉండగలగడమే దైవ స్వభావము, ఇది కేవలం ఆత్మపూర్ణులకు మాత్రమే సాధ్యమవుతుంది.

ఈ భూమిమీద మనం కొన్ని సార్లు అకారణముగానే నిందలు భరించవలసి వస్తుంది, అవమానములు ఎదుర్కొనవలసి వస్తుంది అయినప్పటికిని వాటిని

లెక్కచేయకుండా యేసువైపు మరియు పరలోకము వైపే మన దృష్టిని నిలిపినప్పుడు ఈ భూమిమీద మనకు మనశ్శాంతి వుంటుంది. అటు పరలోక రాజ్యములో నిత్యము దేవునితో దేవదూతలతో సహవాసము చేయుదుము.

కనుక మన నిరీక్షణ ఎటువైపుకో, మన గమ్యమేమిటో క్రైస్తవులుగా మనం గుర్తెరిగి ముందుకు సాగుదాం.

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన
**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

**నెలసరి స్టైఫండ్ రూ.1000**

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
సెల్: 9849031095, 9441754711
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.in

స్తుతి కలుగును గాక